ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.08.2024 సమయం :12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వికసిత భారతదేశ పునాదిని బలోపేతం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువత రాజకీయల్లోకి రావాలని తాము ఇచ్చిన పిలుపుకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోందని ప్రధాన మంత్రి రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో చెప్పారు.
3. మహారాష్ట్రలోని జలగావ్ లో జరిగిన లక్ పతి దీదీ సమ్మేళనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు వేల ఐదు వందల కోట్ల రూపాయల రివ్వాలింగ్ ఫండ్ విడుదల చేశారు.
4. కోల్ కతా లో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం హత్య కేసులో సీబీఐ బృందాలు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నాయి.

---------------------------------

**PM-MANN KI BAAT**

దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వికసిత భారతదేశ పునాదిని బలోపేతం చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ భాగంలోని శివ-శక్తి స్థలంలో

విజయవంతంగా ల్యాండ్ అయిందని, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని నరేంద్ర మోదీ ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో గుర్తు చేశారు.

**--------------------------BYTE--------------------------**

అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల దేశంలోని యువతకు ప్రయోజనంకలిగిందని ప్రధానమంత్రిఅన్నారు. ఈ సందర్భంగా స్పేస్ టెక్ స్టార్ట్ అప్ GalaxEye ని ప్రారంభించిన ఐఐటీ-మద్రాస్ పూర్వ విద్యార్థులతో మోదీ ఫోన్ లైన్ లో సంభాషించారు.

**--------------------------BYTE--------------------------**

రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువతను రాజకీయ వ్యవస్థతో అనుసంధానించాలని ఈ ఏడాది ఎర్రకోట నుంచి తాము ఇచ్చిన పిలుపుకు మంచి స్పందన వస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావడం వల్ల వారి అనుభవం, ఉత్సాహం వికసిత భారతదేశ లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడతాయని, వారు వేసే అడుగు వారి భవిష్యత్తును, దేశ భవిష్యత్తును కూడా మారుస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

**--------------------------BYTE--------------------------**

ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా - పూరా దేశ్ తిరంగా ప్రచారం పతాక స్థాయికి చేరడం సంతోషం కలిగిస్తోందని, హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్‌లో కూడా ఐదు కోట్లకు పైగా సెల్ఫీలు పోస్ట్ అయ్యాయని, ఈ ప్రచారం మొత్తం 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' ను ఆవిష్కరించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

--------------------------BYTE--------------------------

దేశంలో అనేక స్టార్టప్ టీమ్‌లు పర్యావరణాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలలో పాలుపంచు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని ప్రధాన మంత్రి అన్నారు. బొమ్మల రీసైక్లింగ్ కూడా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని, పిల్లలు కొంతకాలం వాడి వదిలేసిన బొమ్మలను రీ సైక్లింగ్ తో వాటిని ఉపయోగించే ప్రదేశాలకు విరాళంగా ఇవ్వాలని పిలుపు ఇచ్చారు.

--------------------------BYTE--------------------------

ఈ నెల 19వ తేదీన ప్రపంచ సంస్కృత దినోత్సవం జరుపుకున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని అనేక దేశాల్లో సంస్కృత భాషపై వివిధ రకాల పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని, సంస్కృతాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు నిరంతరం కొనసాగాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

--------------------------BYTE--------------------------

జీవితాల్లో ఫిట్‌నెస్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని, ఫిట్‌నెస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఫిట్ ఇండియా ప్రచారం సత్ఫలితాలు ఇస్తోందని, ఆరోగ్యంగా ఉండటానికి యోగా, చిరుధాన్యాలకు ఇప్పుడు ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు.

--------------------------BYTE--------------------------

పిల్లల ఆరోగ్యం కోసం వారికి పౌష్టికాహారం అందించడం దేశం ప్రాధాన్యత అని,
నూతన విద్యా విధానానికి పౌష్టికాహార ప్రచారాన్ని అనుసంధానం చేసి నిర్వహిస్తున్న 'పోషణ్ భీ- పఢాయీ భీ' ప్రచారం పిల్లల సమతుల అభివృద్ధిపై దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు.

-------------------------BYTE-------------------------

ఈ నెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వర్షాకాలం సందర్భంగా 'క్యాచ్ ద రెయిన్ మూవ్‌మెంట్'లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. 'ఏక్ పేడ్ - మా కే నామ్' ప్రచారం లో భాగంగా ఎక్కువ చెట్లను నాటాలని కోరారు.

పారిస్‌లో త్వరలో జరిగే పారాలింపిక్స్ లో పాల్గొనే. మన దివ్యాంగ క్రీడాకారులను #cheer4bharatతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

**NSD**

---------------------------------

**రియాక్షన్స్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగంపై పలువురి స్పందన

**-----------బైట్స్----------------**

**-------------------------**

**PM - MAHARSHTRA & RAJASTHAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహారాష్ట్రలో ఈ ఉదయం జలగావ్ లో లక్పతి దీదీ సమ్మేళనంలో పాల్గొంటున్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో ఇటీవలే లఖ్‌పతిగా మారిన 11 లక్షల మంది కొత్త లఖ్‌పతి దీదీలకు మోదీ సర్టిఫికెట్లు అందజేసి సత్కరిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న లఖపతి దీదీలతో కూడా మోదీ సంభాషించారు.

ఈ సందర్భంగా రెండు వేల ఐదు వందల కోట్ల రూపాయల రివాల్వింగ్ ఫండ్‌ను ప్రధానమంత్రి విడుదల చేశారు.

ఈ సాయంత్రం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ లో  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్ హైకోర్టు ప్లాటినం జూబ్లీ వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రాజస్థాన్ హైకోర్టు మ్యూజియాన్ని కూడా మోదీ ప్రారంభిస్తారు.

**NSD**

----------------------------

## R G KAR - CBI

కోల్ కతాలో ఆర్జీ కార్ మెడికల్ కలాశాల ఆసుపత్రిలో వైద్యురాలి పై  హత్యాచారం ఘటన ధర్యాప్తు లో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఈ ఉదయం ఘటనకు సంబంధించిన 15 స్థలాలను పరిశీలించింది. ఆర్జీ కార్ మాజీ ప్రిన్సిపల్ డా. సందీప్ ఘోష్ ను తన నివాసంలో సీబీఐ బృందం విచారిస్తుంది. మరోక సీబీఐ బృందం ఆర్జీ కార్ కళాశాల నూతన ప్రిన్సిపల్, వైస్ ప్రన్సిపల్ ను  ప్రశ్నించనుంది. మరోవైపు సీబీఐ బృందాలు ఆర్జీ కార్ ప్రొఫెసర్ డా. దెబాసిస్ సోమ్ మాజీ మెడిక్ల సూపరిండెంట్ వైస్ ప్రిన్సిపల్ డా. సంజయ్ వశిష్ట్ వైద్య సరఫరాదారుడు బిప్ లాబ్ సింగ్ ను వారి వారి నివాసాలల్లో విచారిస్తున్నాయి.

**NSD**

-------------------------

## TELEGRAM CEO ARRESTED

టెలీగ్రామ్ వ్యవస్థాపకులు సీఈఓ పావెల్ డ్యురోను పారిస్ లోని లీ బార్గెట్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. టెలీగ్రామ్ అనుసంధానికి

సంబంధించి పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న పావెల్ ను వారెంట్ కింది అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ కార్యాలయం వెల్లడించింది. లక్షల మోడరేటర్ల విషయంలో పలు నేరాలకు పాల్పడినట్లు ఆ కోణంలో దర్యాప్తు చేయనుంది. డ్యురో అరెస్టు తర్వాత పరిస్థితి మరింత సమాచారం సేకరించేందుకు ఫ్రాన్స్ లోని రష్యాన్ రాయబార కార్యాలయం సత్వర చర్యలు తీసుకుంటుంది.

**NSD**

---------------------

**SANJIO DP-I**
**25.08.2024**
**PM-MANN KI BAAT (EMBARGOED TILL THE END OF THE BROADCAST)**

Prime Minister Narendra Modi has said that the youth of the nation has benefited a lot by the Space Sector reforms. Addressing the nation in his Mann Ki Baat programme on Akashvani today, the Prime Minister said, a lot is happening in the country which is strengthening the foundation of a developed Bharat. He said, on 23rd of this month, the countrymen celebrated the first National Space Day and celebrated the success of Chandrayan-3. He said, last year, on this day, Chandrayan -3 had made a successful landing on the southern part of the moon at the Shiv-Shakti point. The Prime Minister said, India became the first nation in the world to achieve this accomplishment. Mr Modi also interacted with a team from Spacetech Start-Up GalaxEye which was launched by the alumni of IIT-Madras. The Prime Minister said that the Space ecosystem is becoming very vibrant.

Mr Modi said, this year from Red Fort, he had urged one lakh youth who are not from a political background to connect with the political system. He said, it has garnered tremendous response and a large number of youth are eagerly ready to enter politics. The Prime Minister said, they are looking for the right opportunity and apt guidance. He mentioned he has also received letters from youth across the country on this subject. Mr Modi thanked people for sending in suggestions on the subject. The Prime